BHARATH SAMACHAR DIGITAL

18, ఏప్రిల్ 2026, శనివారం

భారత్ సమాచార్

కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు

భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మెడిగడ్డ బ్యారేజిని ఉమ్మడి వరంగల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ప్రతినిధులతో కలిసి మహబూబాబాద్ బిఆర్ఎస్ జిల్లా_అధ్యక్షులు మహబూబాబాద్_మాజీ_పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు,మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్,భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి,
మాజీ జడ్పీ ఛైర్పర్సన్ గండ్ర జ్యోతి,మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్ తాటికొండ రాజయ్య,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,పుట్టమధు,వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar